ఊరిలో గంజాయి పండించి.. పట్నంల అమ్ముతున్న ఇద్దరి అరెస్టు

వెంగళరావునగర్, అక్టోబర్ 17: పల్లెటూరులో గంజాయి పండించి.. పట్నంలో అమ్ముతున్న ఇద్దరిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 6 కిలోల 300 గ్రాముల గంజాయి, ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఎస్ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్- ఒడిశా సరిహద్దుల్లో ఉన్న పాడేరు జిల్లాకు చెందిన మాధవరావు (20) నగరంలోని ఎల్లారెడ్డిగూడలో ఉంటూ హోటల్‌లో పనిచేస్తున్నాడు. ఇటీవల వాయిదాల పద్ధతిలో ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశాడు. డబ్బు లేకపోవడంతో వాహనం వాయిదాలు చెల్లించడంలేదు. డబ్బు కోసం అతడికి పరిచయం ఉన్న అలెక్స్, రాకేశ్‌ను సంప్రదించాడు. అలెక్స్‌కు గంజాయి పీల్చే అలవాటు ఉంది. తన స్వగ్రామంలో గంజాయి పండించి.. తానే స్వయంగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్టు అలెక్స్ చెప్పాడు. అతడి మాటలు నమ్మిన మాధవరావు తన స్వగ్రామానికి వెళ్లాడు. అక్కడ అతడి సోదరుడు కేశవరావు పండిస్తున్న గంజాయిని రైలులో నగరానికి తీసుకొచ్చి ఎల్లారెడ్డిగూడలోని తన గదిలో పెట్టుకున్నాడు. ఈ గంజాయిని తన మిత్రుడైన రాకేశ్‌తో కలిసి విక్రయించేందుకు బల్కంపేట సమీపంలోని నేచర్‌క్యూర్ రైల్వే స్టేషన్ వద్దకు చేరుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్, ఇతర సిబ్బంది కలిసి పట్టుకున్నారు. మాధవరావు, రాకేశ్‌ను అరెస్టు చేసి, ఓ ద్విచక్ర వాహనం, 6 కిలోల 300 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ మాధవరావు, రాకేశ్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న అలెక్స్, కేశవరావు కోసం గాలిస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు రాజు రాథోడ్, నర్సింగ్‌రావు, అఖిల, ఏఎస్సై బాల రాజు సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

మరో కేసులో నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

కేపీహెచ్‌బీ కాలనీ: కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ పార్కులో గంజాయి విక్రయిస్తున్న నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను కేపీహెచ్‌బీ కాలనీ పోలీలులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 1300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్ డీమార్ట్ సమీపంలోని పార్కులో నలుగురు యువకులు గంజాయి విక్రయిస్తున్నారంటూ పోలీసులకు సమాచారం వచ్చింది. పోలీసులు వెంటనే పార్కు వద్దకు చేరుకుని అనుమానాస్పద స్థితిలో కనిపించిన యువకులను అదుపులోకి తీసుకొని విచారించారు. ప్యాకెట్లలో గంజాయి లభించింది. గంజాయి విక్రయిస్తున్న వారిలో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన రాజేశ్ (24), రమేశ్ కృష్ణ (27), నక్కా నాగవంశీ (23), పల్నాడు జిల్లాకు చెందిన జంపనీ సాయిగోపీ విహారి (26) ఉన్నారు. ఈ నలుగురు యువకులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులని, పశ్చిమ గోదావరి జిల్లా నుంచి గంజాయిని నగరానికి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

ఆర్థిక ఇబ్బందులతో హోంగార్డు ఆత్మహత్య

ఉప్పల్, అక్టోబర్ 17: ఆర్థిక ఇబ్బందులతో హోంగార్డు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉప్పల్ పోలీసుల కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రాంతానికి చెందిన వెంకట్రామయ్య (39) రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో ఉంటున్నాడు. పంజాగుట్ట ఏసీపీ కార్యాలయంలో రెండేండ్లుగా హోంగార్డుగా పనిచేస్తున్నాడు. తన నివాసంలో గురువారం సాయంత్రం చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే అతడు ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

వెంకట్రామయ్యది ప్రభుత్వ హత్యే.!

గత సంవత్సరం సెప్టెంబర్‌లో రవీందర్ అనే హోంగార్డు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు యత్నించి.. ఉస్మానియా దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రవీందర్ చికిత్స పొందుతున్న సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దవాఖానకు వెళ్లి హోంగార్డును పరామర్శించడమే కాకుండా.. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హోంగార్డుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంవత్సరం కావస్తున్నా తమ సమస్యలను సర్కార్ పట్టించుకున్న పాపాన పోలేదని హోంగార్డులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో సైతం హోమ్‌గార్డుల సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొని విఫలమైనదని, వెంకట్రామయ్యది ప్రభుత్వ హత్యేనని హోంగార్డులు ఆరోపించారు.

వృద్ధుడి మరణానికి..

మల్కాజిగిరి: వృద్ధుడి మరణానికి కారణమైన ఓ యువకుడిని అల్వాల్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ కథనం ప్రకారం.. ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ఆంజనేయులు (64) సెప్టెంబర్ 30న శ్రీబేకరీ వద్ద నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా.. ఓ యువకుడు బైక్‌పై వేగంగా వచ్చాడు. నెమ్మదిగా వెళ్లమంటూ ఆంజనేయులు సూచించడంతో ఆ యువకుడు గట్టిగా నెట్టేశాడు. కింద పడిపోయిన వృద్ధుడి తలకు గాయాలై చికిత్స పొందుతూ 15న మరణించాడు. వృద్ధుడి మరణానికి కారణమైన దీపక్ (27)ను పోలీసులు అరెస్టు చేశారు.

HDFC BANK We understand your world HDFC బ్యాంక్ లిమిటెడ్

శాఖ కార్యాలయం: 5-9-22/ఎ & 5-9-22/బి, 4వ అంతస్తు, షాపూజి టవర్స్, షాపూర్‌వాడి, ఆదర్శ్ నగర్, తెలంగాణ సచివాలయం ఎదురుగా, హైదరాబాద్-500 063. సంప్రదించు నెం. 7396168885.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదవబడే అనుబంధం IV ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **HDFC బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన వినియోగదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీ చేసారు. **వివరాలు దిగువ ఇవ్వబడినవి:**

వినియోగదారు పేరు	13(2) నోటీసు తేది	నోటీసు మొత్తం
1) M/s శ్రీచక్ర ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత) దాని యజమాని శ్రీ గద్దం భాను ప్రసాద్ నాయుడు ద్వారా 2) శ్రీ గద్దం భాను ప్రసాద్ నాయుడు (సహ-రుణగ్రహీత) 3) శ్రీ గద్దం భాస్కర్ నాయుడు (సహ-రుణగ్రహీత)	25/06/2024	రూ. 73,61,662/-

స్థిరాస్తి వివరణ: 1) నాదర్‌గుల్ గ్రామ పంచాయతీ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చంపాపేట్ పరిధిలో, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, నాదర్‌గుల్ గ్రామం వద్దగల, సర్వే నెం. 773లో 150 చ.గజాలు లేదా 125.41 చ.మీటర్లకు సమానమైన విస్తీర్ణం, ప్లాట్ నెం. 16 కలిగిన ఖాళీ భూమి యావత్తు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ పైన వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **15 అక్టోబర్, 2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

తేది: 15/10/2024 **అధీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్ **HDFC బ్యాంక్ లిమిటెడ్.**

డ్రగ్స్, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను కట్టడి చేయండి

ఆబ్కారీ డిప్యూటీ కమిషనర్ దశరథ్

సిటీబ్యూరో, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్ అన్నారు. గ్రేటర్‌తో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఆబ్కారీ నేరాలపై నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డీసీ దశరథ్ మాట్లాడుతూ.. జిల్లాలో డీటీఎఫ్, ఎక్సైజ్ బృందాలు డ్రగ్స్‌పై మరింత నిఘా పెంచాలని సూచించారు. గడిచిన సెప్టెంబర్ మాసంలో అధికారుల పనితీరు సంతృప్తికరంగా ఉన్నా.. డ్రగ్స్, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై మరింత దృష్టి పెట్టాలని ఆదేశించారు. గత నెలలో నాటు సారా కేంద్రాలపై పెద్ద ఎత్తున దాడులు నిర్వహించి 56 కేసులు నమోదు చేశామని, 53 మంది నిందితులను అరెస్టు చేసి, 111లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. నాటు సారాను పూర్తిగా నిర్మూలించే దిశగా సిబ్బంది, అధికారులు మరింత కృషి చేయాలన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌కు సంబంధించి మూడు కేసులు నమోదు చేసి, ఏడుగురిని అరెస్టు చేసి, వారి నుంచి 81 లీటర్ల నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. ఈ మధ్య కాలంలో కొన్ని ముఠాలు నకిలీ మద్యాన్ని విక్రయిస్తున్నాయని, దీనికి తోడు కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం నగరానికి సరఫరా అవుతున్నదన్నారు. వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముఖ్యంగా విమానాశ్రయం వద్ద పటిష్ట నిఘా పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్, శంషాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, సరూర్‌నగర్, వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు కృష్ణప్రియ, ఎస్‌కె. ఫయాజుద్దీన్, కె.నవీన్‌కుమార్, ఎస్.ఉజ్వలారెడ్డి, కె.విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఆబ్కారీ డిప్యూటీ కమిషనర్ దశరథ్

ముంబై క్రైమ్ పోలీసులమంటూ టోకరా

రూ.90 వేలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

మధురానగర్ పీఎస్‌లో కేసు నమోదు

వెంగళరావునగర్, అక్టోబర్ 17: ముంబై సైబర్ క్రైం పోలీసులమంటూ బురిడీ కొట్టించిన సైబర్ క్రిమినల్స్ రూ.90 వేలు కాజేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడకు చెందిన బి.శివకుమార్ (30) సిస్టమ్ అడ్మిన్‌గా పని చేస్తున్నాడు. అతడికి ఈ నెల 15న ఫెడెక్స్ కస్టమర్ కేర్ నుంచి కాల్ చేస్తున్నామంటూ ఓ ఫోన్ కాల్ వచ్చింది. మీరు పంపిన పార్శిల్‌లో డ్రగ్స్ ఉన్నాయి.. పాస్‌పోర్ట్ కూడా ఉంది.. ఈ కాల్‌ను ముంబై సైబర్ క్రైమ్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాను.. అని చెప్పారు. అనంతరం వాట్సాప్ కాల్ చేసిన సైబర్ నేరగాళ్లు.. తాము ముంబై సైబర్ క్రైం బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నామంటూ.. మీ ఆధార్ కార్డ్‌ను అసాంఘిక కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు.. ముంబైలోని 3 వేర్వేరు బ్యాంకు ఖాతాలకు ఆధార్ కార్డ్ అనుసంధానమై ఉన్నది.. అని చెప్పాడు. మనీ లాండరింగ్ కేసులు, టెర్రరిస్ట్ కార్యకలాపాలకు వినియోగించారని చెప్పాడు. దర్యాప్తునకు సహకరించాలంటూ.. రెండు పీడీఎఫ్ ఫైల్స్‌ను పంపారు. సీబీఐ పంపినట్టు ఉన్న డాక్యుమెంట్‌పై దర్యాప్తునకు సహకరించాలని రాసి ఉంది. కేసు దర్యాప్తు చేసేందుకు తాము చెప్పిన ఖాతాలకు డబ్బు పంపాలన్నారు. బాధితుడు రూ.45,454 మొదటిసారి, రెండోసారి రూ.45,454లు పంపించాడు. రెండు దఫాలు రూ.90,908 పంపించాడు. ఇంకా డబ్బు పంపాలని కోరడంతో.. శివకుమార్‌కు అనుమానం వచ్చింది. ముంబై పోలీసులమంటూ సైబర్ నేరగాళ్లు తన నుంచి డబ్బును కాజేశారని పేర్కొంటూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా.. 21 నుంచి ఆన్‌లైన్‌లో వివిధ అంశాలపై పోటీలు

సిటీబ్యూరో, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): ప్రతి ఏటా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పోలీసు పతాక దినోత్సవం సందర్భంగా రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో 21 నుంచి పోలీసులు, విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై ఆన్‌లైన్‌లో వ్యాస రచన పోటీలు, పోలీసు సంబంధిత అంశాలతో షార్ట్ ఫిల్మ్ పోటీలు, ఆన్‌లైన్ ఫొటోగ్రఫీ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు సీపీ సుధీర్ బాబు తెలిపారు. పోటీలకు సంబంధించిన వివరాలను రాచకొండ కమిషనరేట్ సోషల్ మీడియా ఖాతాల్లో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఆన్‌లైన్‌లో జరిగే ఈ పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 27వ తేదీ వరకు ఎంట్రీలను పంపించాలని సూచించారు. పోలీసు పతాక దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 21వ తేదీన అంబర్‌పేటలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

యువతిపై లైంగిక దాడి.. 20 ఏండ్ల జైలు శిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, అక్టోబర్17 (నమస్తే తెలంగాణ): పెండ్లి చేసుకుంటానని నమ్మించి బలవంతంగా లైంగికదాడికి పాల్పడ్డ నిందితుడు ఎండి.ఫరీద్ (31)కు 20 ఏండ్ల జైలు శిక్ష, ఆరు వేల జరిమానా విధిస్తూ.. బాధితురాలికి రూ. 3 లక్షల పరిహారం అందజేయాలని న్యాయసేవా సంస్థను ఆదేశిస్తూ రంగారెడ్డి జిల్లా ప్రత్యేక మహిళా న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీమతి వాణి తీర్పునిచ్చారు. అదనపు పీపీ పి.మంజులా దేవి కథనం ప్రకారం.. శంషాబాద్ పట్టణంలోని అహ్మదనగర్‌లో బాధితురాలి కుటుంబం ఉంది. వీరింటికి సమీపంలోనే నిందితుడు ఎండి.ఫరీద్ పంక్చర్ షాపు నడిపిస్తూ.. నిత్యం బాధితురాలి (20) ఇంటికి వస్తూ ఆమె కుటుంబంతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నాడు. బాధిత యువతిని ప్రేమిస్తున్నానని వెంటపడి, 2017, అక్టోబర్12 అర్ధరాత్రి బాధితురాలు నిద్రస్తుండగా.. ఇంట్లోకి చొరబడిన నిందితుడు ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా లైంగికదాడికి పాల్పడి.. పెండ్లి చేసుకుంటానని నమ్మబలికాడు. అనంతరం అతడు పెండ్లికి నిరాకరించడంతో బాధితురాలు ఆర్‌జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి, పూర్తి ఆధారాలతో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

మాదాపూర్ శాఖ
1-112/86, సర్వే నెం. 55/ఇ (పార్ట్), కిమ్స్ హాస్పిటల్ కాంపౌండ్ బిల్డింగ్, మెయిన్ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-500 084.

స్వాధీనతా ప్రకటన {రూల్ 8(1)} (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాదాపూర్ శాఖ (12821) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 40,31,777.49** (నలభై లక్షల ముప్పై ఒక్క వేల ఏడు వందల డబ్బై ఏడు రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత: మెసర్స్ జెపి టెంట్ హౌస్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని యజమానురాలు శ్రీమతి తన్నీరు వేణు కుమారి, భర్త: తన్నీరు ప్రసాద్,** చిరునామా: ప్లాట్ నెం. 311/ఎ, రంగనాథ్ నగర్ కాలనీ, గోపన్‌పల్లి, హైదరాబాద్-500 019 మరియు **హామీదారు: మరణించిన వారి ఆస్తి శ్రీ గుంజి చెంచు రామయ్య, తండ్రి: స్వర్గీయ జి.యానంది,** ప్రాతినిధ్యం వహిస్తున్న దాని న్యాయవారసులు, ఇం.నెం. 1-57/265/బి, శ్రీరాంనగర్ కాలనీ, చిరక్ పబ్లిక్ స్కూల్ సమీపాన, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా వారిని కోరుతూ **31 జూలై 2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **15 అక్టోబర్ 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 40,31,777.49** (నలభై లక్షల ముప్పై ఒక్క వేల ఏడు వందల డబ్బై ఏడు రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాదాపూర్ శాఖ (12821)** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

శ్రీ గుంజి చెంచు రామయ్య, తండ్రి: స్వర్గీయ జి.యానందికి చెందిన, (500 చ.గజాలు లేదా 418 చ.మీటర్లు విస్తీర్ణంలో) 200 చ.గజాలు లేదా 167.2 చ.మీటర్లు విస్తీర్ణం, GHMC రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, గోపన్‌పల్లి గ్రామం, రంగనాథ నగర్ వద్దగల, సర్వే నెం. 158, 159/డిలో ప్లాట్ నెం. 310 నార్త్ పార్ట్‌పై PTIN No. 1120000759తో ఇం.నెం. 2-89/2/6/8/5/1 కలిగిన భూమి మరియు భవనం, **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 311, దక్షిణం: ప్లాట్ నెం. 310 పార్ట్, తూర్పు: 33'వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం. 313.

తేది: 15-10-2024, **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్. **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

sf | సుందరం హోమ్

నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002.
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.

శాఖ కార్యాలయం: నెం. 6-945, 1వ అంతస్తు, లక్ష్మీ తులసీ రెసిడెన్సీ, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500 072, ఫోన్: 040-2316 2224 / 2316 3334.

డిమాండ్ ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద)

SARFAESI యాక్ట్, 2002 క్రింద మీలోని ప్రతి ఒక్కరిపై కంపెనీ చర్యలు చేపట్టడం జరుగుతుందని దిగువ వివరించిన పార్టీలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా మీలోని ప్రతి ఒక్కరికి విడిగా పంపబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీరు దిగువ తెలిపిన బకాయి మొత్తాన్ని ఉమ్మడిగా మరియు విడివిడిగా చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మీ ఇరువురిని/అందరిని కోరడమైనది. విఫలమైనచో కంపెనీ సదరు చట్టం క్రింద పేర్కొన్న విధంగా వడ్డీ మరియు వ్యయాలతో తమ బకాయిలను రాబట్టుకొనుటకు SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు సంక్రమించిన అన్ని లేదా ఏవైనా అధికారాలను వినియోగించుకుని ముందుకు సాగుతుంది. కంపెనీకి లభించే ఏదైనా ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ ప్రకటన మీకు ఉద్దేశించబడినదని తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత & సహ-రుణగ్రహీత, హామీదారు పేరు & చిరునామా	ఫైల్ నెం. మొత్తం (బకాయి రూ.)	సెక్యూర్డ్ ఆస్తి వివరణ
1	**శ్రీ నాగరాజ్ ఔటి (రుణగ్రహీత),** ఇం.నెం. 16-332/3, P.No. 23/1, ద్వారకామి కాలనీ, RN రెడ్డి నగర్, మీర్‌పేట్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500 097, **శ్రీ ఎ. శివజలంధర్ (సహ-రుణగ్రహీత),** ఇం.నెం. 15-2-672, కిషన్‌గంజ్, ఆర్యసమాజ్, బేగంబజార్, నాంపల్లి, హైదరాబాద్-500 012.	**File No. 65501169** బకాయి మొత్తం (16-09-2024 నాటికి) **రూ. 8,28,007/-** **(ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల ఏడు రూపాయలు మాత్రమే)** + వాస్తవ చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర చార్జీలు.	L.B.నగర్, రంగారెడ్డి (ఈస్ట్), జిల్లా రిజిస్ట్రార్, రంగారెడ్డి జిల్లా, మీర్‌పేట్ గ్రామ పంచాయతీ పరిధిలో, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, మీర్‌పేట్ గ్రామం వద్ద గల, R.C.C. రూఫ్‌తో 504 చ.అ. ప్లింత్ ఏరియా గల, 100 చ.గజాలు లేదా 83.61 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నెం. 22లో ప్లాట్ నెం. 23 తూర్పు భాగం యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: 30' వెడల్పు రోడ్, దక్షిణం: సర్వే నెం. 19, తూర్పు: ప్లాట్ నెం. 22, పడమర: ప్లాట్ నెం. 23 పడమర భాగం, ఎస్ఆర్ఓ ఎల్‌బినగర్, టైటిల్ డీడ్ నెం. 13040/2014లో మరింత వివరంగా మరియు విపులముగా పేర్కొనబడింది.

తేది: 16/09/2024 **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335088

BUSINESS OFFER

★ప్రతిరోజూ రూ. 3,000/- నుండి 50,000/- సంపాదించే సువర్ణావకాశం... 100% నిజం, నిజాయితీగా, చట్టబద్ధంగా, మనం సంపాదిస్తూ, 10 మందికి ఉపాధి. ఇ-బైక్ వ్యాపారం: 9030769178. NT-335086

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-334825

PLOT FOR SALE

★నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా|| గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-338776

★దసరా/దీపావళి స్పెషల్ ఆఫర్: శ్రీశైలం హైవే మెయిన్ రోడ్‌లో కందుకూర్ దగ్గర HMDA అప్రూవల్ లేఔట్ ఓపెన్ ప్లాట్లు & All Devp. విల్లాస్ కలవు. పోచారం దగ్గర HMDA లేఔట్. Ph: 7095344396. NT-335076

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. NT-338784

★శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్ టౌన్, AIMSకు అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే||క||, అల్ డె||, స్పాట్ రిజి||, బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546. NT-336726

★Yapral Near Durgamma Temple, 135 Sq.yds., East Face, Bore & Electricity is available. Plots Size: 30 x 41, 20 Ft. Road. Plz. Contact: 9849606836, 9100278027. NT-334809

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-338777

CHANGE OF NAME

★I, BOGGRAM CHAKRADHAR. Hereby state that My Surname is wrongly mentioned in My Wife's Passport. My actual Surname is BOGGRAM but it is printed as BANGARAM. This is for your information. NT-80

CHANGE OF NAME

★I, RAJANALA PRABHAVATHI, W/o. Rajanala Bal Reddy, Residing at Plot No. 152, 153, Flat No. 201, VNR Residency, Adarsh Nagar Colony, Uppal, Medchal-Malkajgiri District-500 039, Telangana State. Changed My name from PARBHWATI to RAJANALA PRABHAVATHI. NT-335092

★I, RUKMESH MOHAN WADDEPALLI, R/o. Plot No. 6-90, Magadha Village, Gandipet Main Road, Kokapet, Hyderabad, Telangana-500 075, have Changed My Minor Daughter's Name from ARUSHI RUKMESH WADDEPALLI to ARUSHI WADDEPALLI, vide Affidavit Dated 15 Oct., 2024, before Notary P.Devadas, Hyderabad. NT-38540

LOST

★I, HIMA BINDU ESANAKULA, W/o. Giriprasad Esanakula, R/o. F.No. 201, Ananda Bharati Apts., Manikonda, Hyd-85, have Lost My Passport No: K8064995 while travelling. If found, please Call: 9030808818. NT-Jella

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

HDFC BANK We understand your world HDFC బ్యాంక్ లిమిటెడ్ | **స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) {రూల్ 8(1)}**

హెడ్ ఆఫీస్: HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400013. **రీజినల్ ఆఫీస్:** HDFC బ్యాంక్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్, బ్యాంక్ హౌస్, ఇం.నెం. 6-3-246 మరియు 6-3-244/A, 3వ అంతస్తు, రొక్సానా పల్లాడియం, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **HDFC బ్యాంక్ లిమిటెడ్**, దాని నమోదిత కార్యాలయం బ్యాంక్ హౌస్, సేనాపతి బపట్ మార్గ్, లోయర్ పరేల్ , ముంబయి-400013 మరియు దాని ఒక కార్యాలయం/ ప్రాంతీయ కార్యాలయం, **HDFC** బ్యాంక్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్, HDFC బ్యాంక్ హౌస్, ఇం.నెం. 6-3-246 మరియు 6-3-244/A, 3వ అంతస్తు, రొక్సానా పల్లాడియం, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **30.06.2024 నాటికి రూ. 5,35,52,226.78 (ఐదు కోట్ల ముప్పై ఐదు లక్షల యభై రెండు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత **1. M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత)**, సూట్ నెం.216, 2వ అంతస్తు, ప్రజయ్ కార్పొరేట్ హౌస్, చికోటి గార్డెన్స్, ప్రకాష్‌నగర్ మెట్రో స్టేషన్ సమీపాన, హైదరాబాద్, తెలంగాణ-500016, మరియు డి.నెం.403, మెట్రో రెసిడెన్సీ, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082, ఫోన్ నెం.9494609696, ఇమెయిల్: accounts@catalogsolutions.in. **2. శ్రీ లగుమవరపు వెంకట గురు అభిరామ్ (డైరెక్టర్/హామీదారు)**, తండ్రి లగుమవరపు శ్రీనివాస రావు, 4-41/ఎ, శ్రీ వెంకటేశ్వర నిలయం, వికాస్ నగర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500060, ఫోన్ నెం: 9494639696, 9290455555. **3. శ్రీమతి సంజన లగుమవరపు (డైరెక్టర్/హామీదారు)**, ఇం.నెం.16-11-741/సి/ఎ/27, బిందు హాస్పిటల్స్ సమీపాన, శాలివాహన నగర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500036, ఫోన్ నెం: 9290455555 వారిని కోరుతూ పైన తెలిపిన చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద **29.07.2024న డిమాండ్ నోటీస్** జారీ చేశారు మరియు **13-08-2024న నమస్తే తెలంగాణ (తెలుగు) మరియు తెలంగాణ టుడే (ఇంగ్లీష్)**లో సెక్షన్ 13 (2) క్రింద సదరు డిమాండ్ నోటీసు యొక్క పత్రికా ప్రచురణ కూడా చేశారు.

రుణగ్రహీత, హామీదారు (లు) మరియు తనఖాదారు (లు) సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ ఇందులో వివరించబడిన ఆస్తులను HDFC బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **17 అక్టోబర్ 2024న** నిర్మాణాత్మక/ లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత, హామీదారు (లు) మరియు తనఖాదారు (లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

దిగువ తెలిపిన ఆస్తులతో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏదేని లావాదేవీలు పైన తెలిపిన మొత్తం మరియు దానిపై వడ్డీ మొత్తం కొరకు **HDFC బ్యాంక్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ముఖ్యంగా రుణగ్రహీత, హామీదారు (లు) మరియు తనఖాదారు (లు) మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత, హామీదారు (లు) మరియు తనఖాదారు (లు) ను కోరడమైనది.

స్థిరాస్తుల వివరణ

క్ర.సం.	స్థిరాస్తి వివరణ	తనఖాదారు
1	**ఆస్తి-1 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2843/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఓ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4-31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 24.24 చ.మీటర్లు లేదా 29 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 910 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్-ఇలో ఐదవ అంతస్తులో ఫ్లాట్ నెం.లు521 మరియు 523 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **ఐదవ అంతస్తులో ఫ్లాట్ నెం.521 మరియు 523 సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: మెట్లు మరియు ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
2	**ఆస్తి-2 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2844/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఓ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4-31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 24.24 చ.మీటర్లు లేదా 29 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 910 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్-ఇలో మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.లు 121 మరియు 123 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.121 మరియు 123 సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: మెట్లు మరియు ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
3	**ఆస్తి-3 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2845/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఓ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4-31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 24.24 చ.మీటర్లు లేదా 29 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 910 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్-ఇలో రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.లు 221 మరియు 223 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.221 మరియు 223 సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: మెట్లు మరియు ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
4	**ఆస్తి-4 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2839/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఓ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4-31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 31.76 చ.మీటర్లు లేదా 38 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 1361 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్-ఇలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. జి-4 యావత్తు మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. జి-4 సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: కారిడార్.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
5	**ఆస్తి-5 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2842/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఓ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4-31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 35.11 చ.మీటర్లు లేదా 42 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 1516 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్-ఇలో మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం.లు 305 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం. 305 సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** మెట్లు మరియు ఖాళీ, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
6	**ఆస్తి-6 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 10410/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఓ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4-31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 31.76 చ.మీటర్లు లేదా 38 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 1476 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్-ఇలో నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నెం.412 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నెం.412 సరిహద్దులు:** ఉత్తరం: మెట్లు మరియు ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్ మరియు ఖాళీ, పడమర: ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
7	**ఆస్తి-7 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2440/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఓ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4-31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 24.24 చ.మీటర్లు లేదా 29 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 910 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్-ఇలో నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నెం.421 మరియు 423 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నెం.421 మరియు 423 సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: మెట్లు మరియు ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
8	**ఆస్తి-8 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2439/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఓ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4-31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 24.24 చ.మీటర్లు లేదా 29 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 910 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్-ఇలో మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం.లు 321 మరియు 323 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం. 321 మరియు 323 సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** మెట్లు మరియు ఖాళీ, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్

ప్రదేశం: హైదరాబాద్ **శ్రీకాంత్ సుఖవాసి, అధీకృత అధికారి**
తేది: 17.10.2024 **HDFC బ్యాంక్ లిమిటెడ్**